# పార్టీ గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## యువతకు ప్రభుత్వం చేయూత : మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి



యాప్రాల్‌లో సంక్షేమ ఫలాలను స్థానికులను వివరిస్తున్న బీఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి

నేరేడ్‌మెట్, ఆగస్టు 1 : మల్కాజిగిరి నియోజవర్గంలో బీఆర్ఎస్ పార్టీ గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మల్కాజిగిరి పార్లమెంట్ పార్టీ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం యాప్రాల్‌లోని పలు కాలనీల్లో స్థానిక కార్పొరేటర్ మీనా ఉపేందర్ రెడ్డితో కలిసి ఆయన పర్యటించి.. స్థానికులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..నియోజకవర్గ ప్రజలకు, పార్టీ శ్రేణులకు తాను నిరంతరం అందుబాటులో ఉంటూ .. సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని.. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఉపేందర్‌రెడ్డి, శివ, సాయిగౌడ్, రాజేశ్, సుమన్‌గౌడ్ , మహేశ్, బబ్లూ, ఉత్తమ్ రెడ్డి, వసంత్, శ్యాం, విక్రమ్‌గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, నరేశ్, కరుణాకర్, దీన్‌దయాళ్, బంటు, అల్బర్ట్, మిచెల్, రోహిత్, రాజ్, రఘుపతిరెడ్డి, శోభ, పరిమళ, ప్రమీల, రమాదేవి, విజయలక్ష్మి, ఆర్తి, తదితరులు పాల్గొన్నారు.



మచ్చ బొల్లారం డివిజన్ బీఆర్ఎస్ నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, అక్టోబర్ 1: యువతకు తెలంగాణ ప్రభుత్వం చేయూత నిస్తుందని బీఆర్ఎస్ పార్టీ కంటోన్మెంట్, మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి అ న్నారు. ఆదివారం మచ్చబొల్లారం డివిజన్, వినాయక్‌నగర్ డివిజన్‌ల బీఆర్ఎస్ నాయకులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ.. యువత స్వయం ఉపాధి కోసం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్‌ల ద్వారా రుణాలను అందజేస్తుందని అన్నారు. దళితబంధు పథకంలో నియోజక వర్గానికి 100మందికి ఒక్కొక్కరికి రూ.10లక్షల ఆర్థిక సహాయం అందజేశామని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి పనులకు యువత ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని అన్నారు. పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జవహర్‌నగర్ కార్పొరేటర్ మురుగేశ్, నియోజకవర్గ ఇన్‌చార్జి బద్దం పరశురాంరెడ్డి, హేమంత్ రెడ్డి, ధర్మేష్‌యాదవ్, ఉమేశ్‌కుమార్, సాయిసూర్య ఎన్‌క్లేవ్ అసోసియేషన్ అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు రాఘవేందర్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శి ఐలయ్యయాదవ్, సాయి, శోభన్, దేవేందర్, నాగరాజు, ఆనంద్, పద్మారావు, సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.



ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించి.. మందులు అందజేస్తున్న బీఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి

## ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

### బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి

నేరేడ్‌మెట్, అక్టోబర్ 1 : ఉచిత వైద్య సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం నేరేడ్‌మెట్ డివిజన్, యాప్రాల్‌లోని ప్రభుత్వ పాఠశాలలో అరుంధతి దవాఖాన ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన స్థానిక కార్పొరేటర్ మీనా ఉపేందర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా పలువురికి పరీక్షలు నిర్వహించి.. మందులను అందజేశారు. ఈ సందర్భంగా మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. ఉచిత వైద్య సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని , ఎలాంటి సమస్యలున్నా అరుంధతి దవాఖానకు వెళ్లాలని కోరారు. ఈకార్యక్రమంలో ఉపేందర్‌రెడ్డి, శివ, సాయిగౌడ్, రాజేశ్, సుమన్‌గౌగ్, మహేశ్, బబ్లూ, ఉత్తమ్ రెడ్డి, వసంత్, శ్యాం, విక్రమ్‌గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, నరేశ్, కరుణాకర్, దీన్‌దయాళ్, బంటు, అల్బర్ట్, మిచెల్, రోహిత్, రాజ్, రఘుపతిరెడ్డి, శోభ, పరిమళ, ప్రమీల, రమాదేవి, విజయలక్ష్మి, ఆర్తి పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్యసేవలు...



మల్లికార్జుననగర్‌లో జరిగిన ఉచిత వైద్య శిబిరంలో కార్పొరేటర్

గౌతంనగర్, అక్టోబర్ 1 : అన్ని వర్గాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందాల్సిన అవసరం ఉందని గౌతంనగర్ కార్పొరేటర్ మేకల సునీతారాము యాదవ్ అన్నారు. ఆదివారం గౌతంనగర్ డివిజన్, మల్లికార్జుననగర్ అసోసియేషన్ భవన్‌లో షేనాయ్ దవాఖాన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని కార్పొరేటర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. పేదలకు వైద్య సేవలందించే లక్ష్యంతోనే ప్రభుత్వం బస్తీ దవాఖా నలను ఏర్పాటు చేసిందన్నారు. షేనాయ్ దవాఖాన డాక్టర్లు ,సిబ్బంది వైద్య శిబిరాన్ని నిర్వహించి ఉచితంగా పరీక్షలు చేసి మందులను అందజేశారు. ప్రజలకు వైద్య సేవలందించేందుకు స్వచ్ఛందంగా ప్రైవేటు దవాఖాన యజమాన్యాలు ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మేకల రాముయాదవ్, కాలనీ సంక్షేమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులను, వయోవృద్ధులను రక్షించుకుందాం..



మల్లికార్జుననగర్‌లో జరిగిన వయోవృద్ధుల దినోత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్ మేకల సునీత, డీసీ రాజు, తదితరులు

గౌతంనగర్,అక్టోబర్1 : తల్లిదండ్రులను, వయోవృద్ధులను రక్షించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కార్పొరేటర్ మేకల సునీతారాముయాదవ్ అన్నా రు. ఆదివారం గౌతంనగర్ డివిజన్ పరిధి మల్లికార్జుననగర్ ఫ్రెండ్స్‌అసోసియేషన్ కమ్యూనిటీహాల్‌లో వయోవృద్ధుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మేకల సునీత, డిప్యూటీ కమిషనర్ రాజులు సీనియర్ సిటిజన్లను సన్మానించి గౌరవించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తల్లిదండ్రులను, వయోవృద్ధులను సంరక్షించుకోవాలని, వారి పట్ల ప్రేమానురాగాలను కురిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మేకల రాముయాదవ్, కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.





అల్వాల్‌లోని వినాయక మండపంలో ఆదివారం బీఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి, తదితరులు పూజలు నిర్వహించారు. అనంతరం అల్వాల్ సూర్యనగర్‌లో విగనహార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన వినాయక మండపంలో రూ.2,60లక్షలకు లడ్డును నాగేశ్ దక్కించుకున్నారు.

*– మల్కాజిగిరి, అక్టోబర్ 1*

## పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత..



గౌతంనగర్‌లోని పరిసరాలను శుభ్రపరుస్తున్న కార్పొరేటర్ మేకల సునీత, డిప్యూటీ కమిషనర్ రాజు, తదితరులు

గౌతంనగర్,అక్టోబర్1 : పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని కార్పొరేటర్ మేకల సునీతారాముయాదవ్ అన్నారు . ఆదివారం గౌతంనగర్‌లో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మల్లికార్జుననగర్, గౌతంనగర్‌లో ఉన్న వీధులను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. జీహెచ్‌ఎంసీ ..పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టిసారించిందన్నారు. ప్రజల ఆరోగ్యం కోసం ఎప్పటికప్పుడు పరిసరాల పరిశుభ్రతపై ప్రభుత్వం అవగాహన కల్పిస్తూ జీహెచ్‌ఎంసీ ద్వారా స్వచ్ఛ కార్యక్రమాలను చేపడుతుందన్నారు. ఈ కార్యక్రంలో డిప్యూటీ కమిషనర్ రాజు, బీఆర్ఎస్ నాయకులు మేకల రాముయా దవ్, కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతపై అవగాహన ఉండాలి

నేరేడ్‌మెట్, అక్టోబర్ 1 : పరిసరాల పరిశుభ్రతే లక్ష్యం గా ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని సఫిల్‌గూడ డీఏవీ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ శేషాద్రి నాయడు అన్నా రు. ఆదివారం సఫిల్‌గూడ డీఏవీ పబ్లిక్ స్కూల్ ఆవరణలో ఎన్‌సీసీ విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి చీపు ర్లు పట్టి శ్రమదానం చేశారు. అనంతరం ప్రతి ఒక్క విద్యార్థికి వీధి, పట్టణం.. అంతటా స్వచ్ఛతను పాటించాలని సూచించారు. పరిసరాల శుభ్రత లేకుండా ప్ర జలు ఆరోగ్యంగా ఉండటం సాధ్యం కాదని ప్రిన్సిపాల్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎన్‌సీసీ ఆఫీసర్ సుభాష్ చందర్, ఎన్.చారి, నరేందర్, కరన్ సింగ్, శివలాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ ఇండోర్‌స్టేడియంలో షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు

ఉప్పల్, అక్టోబర్ 1 : ఉప్పల్‌లోని ఇండోర్ స్టేడియంలో షటిల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ హాజరైనారు. ఈ సందర్భంగా పోటీలను ప్రారంభించి, ప్రసంగించారు. క్రీడలు ఆరోగ్యానికి దోహదపడుతాయని చెప్పారు. అనంతరం గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నేతలు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, కొకొండ జగన్, బాణాల నారాయణరెడ్డి, శ్యామ్, బాలు పాల్గొన్నారు.

## పరిసర పారిశుధ్యంతో ప్రజలకు ఆరోగ్యం.



అల్వాల్ డివిజన్‌లో పరిసరాలను శుభ్రం చేస్తున్న కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, తదితరులు

మల్కాజిగిరి, అక్టోబర్ 1: పరిసర పారిశుధ్యంతో ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతిశ్రీనివాస్ రెడ్డి అన్నా రు. ఆదివారం స్వచ్ఛతా హీ సేవలో భాగంగా అల్వాల్, ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్‌లలో కార్పొరేటర్లు శాంతిశ్రీనివాస్‌రెడ్డి, ప్రేమ్‌కుమార్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలు స్వచ్ఛందంగా పరిసర పారిశుధ్యంలో పాల్గొనాలన్నారు. ప్రభుత్వం ఇంటింటికి రెండు చెత్త బుట్టలను అందజేసిందని ,తడి-పొడి చెత్తను వేరువేరు చెత్త బుట్టలలో వేయాలని అన్నారు. రోడ్లపైన, ఓపెన్ నాలాలో చెత్తను వేయవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీ శ్రీనివాస్ రెడ్డి, డీఈ లౌక్య, సినీ నటుడు డాక్టర్ కామాక్షి భాస్కరాల, ఏఎంహెచ్ మంజుల, ప్రేమ్, మల్లేశ్, రాజసింహారెడ్డి, శేఖర్, సత్యనారాయణ పాల్గొన్నారు.